# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 22, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I I, నంబరు. 2

నందననామ సం. ఫాల్గుణ శు. 10

**FRIDAY, THE 22ND MARCH, 2013**

**NINETEENTH SESSION, VOLUME I I, NO. 2**
**1ST CHAITRA, 1934 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |

| | | |
|---|---|---|
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామనరసింహం |
| | | శ్రీమతి టి. సత్యవేదకుమారి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**శుక్రవారం, మార్చి 22, 2013**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**

**సభా కార్యక్రమం ః**

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ.
2. 2012-13 (Supplimentary Expenditure) అదనపు అంచనా ఖర్చు పద్దు.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2013, మార్చి 22వ తేది, శుక్ర వారం

## పంతొమ్మిదవ సమావేశపు ఎనిమిదవ రోజు

## (సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

## 1. వాయిదా తీర్మానాల తిరస్కరణ.

MR.CHAIRMAN: The First Adjournment Motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding need to implement the directions issued by the Union Ministry of Tribal Welfare to cancel the Bauxite Mining in Visakhapatnam District by the State Government has been disallowed.

The Second Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about the reluctance of the Government to stop Bauxite Mining in Visakhapatnam Agency area has been disallowed.

The Third Adjournment Motion given notice of by Sri Jalli Wilson Garu and others regarding need to discuss about the problems of agitating Anganwadi workers in the State on clothes has also been disallowed.

The Fourth and last Adjournment Motion given notice of by Sri M.V. S. Sarma Garu and others regarding need to discuss about the serious unrest among Tribals of Paderu Agency area, Visakhapatnam District over the refusal of the State Government to honour and implement the directions issued by the Central Government regarding Bauxite mining has also been disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానికసంస్థలు) : అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలో ఉన్నటువంటి బాక్సైట్ అనుమతులను రద్దు చేయమని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. గిరిజనులందరూ బాక్సైట్ గనులను త్రవ్వటానికి వీలులేదని ఆందోళన చేస్తున్నారు. దీనిని బ్యాన్ చేశామని ఇద్దరు కేంద్ర మంత్రులు స్పష్టంగా చెప్పినప్పటికీ కూడా, రాష్ట్ర ప్రభుత్వం దానిని రద్దు చేయకుండా పునఃపరిశీలన చేయమందని ఉత్తరాలు రాశారని చెపుతున్నారు. అసలు ఆ ఉత్తరాలు ఏ గ్రౌండ్స్ మీద రాశారో, వాటిని సభలో ఉంచమని నిన్న కోరాము. నిన్న సభలో పెడతామని అన్నారు. కానీ పెట్టలేదు. కనీసం ఈరోజైనా సభలో ఉంచుతారని అనుకున్నాము. అదీ జరగలేదు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అమలు పరుస్తాము, బాక్సైట్ అనుమతులను రద్దు చేస్తామని క్యాటగారికల్‌గా సమాధానం చెప్పాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. వారు సమాధానం చెప్పేవరకూ ఈ సభను వాయిదా వేయాలని కోరుతున్నాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) ః అధ్యక్షా, చింతపల్లిలో జరిగినటువంటి ఒక సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, మైనింగ్‌ను చట్టప్రకారమే చేస్తామని చెప్పారు. మైనింగ్ వద్దని గిరిజనులు కోరుకుంటున్నారు. గిరిజన ప్రాంతంలో, గిరిజనులు వద్దన్న తరువాత మైనింగ్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఎ.పి.ఎం.డి.సి వారు మాకు రాష్ట్రంలో ఉన్నటువంటి గనులన్నిటిమీద సర్వాధికారాలు ఉన్నాయన్నట్లు మాట్లాడుతున్నారు. షెడ్యూల్ (5) ప్రకారం, గిరిజనులకు తప్ప మిగతా వారికి దానిమీద అధికారం లేదు. షెడ్యూల్ (5) క్రింద రాజ్యాంగం వారికి ఆ అధికారం ఇచ్చింది. దానిని గౌరవించమని కేంద్ర ప్రభుత్వం కూడా కోరింది. కానీ ఆ ఉత్తర్వులను గౌరవిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అనడం లేదు. చట్ట ప్రకారం మైనింగ్ చేస్తామని అంటున్నారు. దీనివల్ల గిరిజనులు చాలా ఆందోళనలు చేస్తున్నారు. దీనిగురించి నిన్న సభలో చర్చ జరిగిన తరువాత కూడా స్పష్టమైన నిర్ణయం రానందువల్ల, గిరిజన ప్రాంతంలో ఆందోళన మొదలయింది. ఒక్కసారి ఏజన్సీ ప్రాంతంలో ఆందోళనలు మొదలైతే, అది ఎక్కడదాకా వెళుతుందో చాలా అనుభవాలు చెపుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను మేము అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి, గిరిజనుల ఆందోళనను తొలగించవలసిందిగా మేము కోరుతున్నాము. We want peaceful atmosphere in the Agency area for which, the Government should take prime responsibility, but they are evading the responsibility, which is most unfortunate. కేంద్ర ప్రభుత్వం చెప్పిన తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ పునఃపరిశీలన చేయమని ఉత్తరాలు రాయడం, ఇవన్నీ ప్రజలలో ఆందోళనలు కలిగిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను ఎందుకు గౌరవించడం లేదని మేము అడుగుతున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః అధ్యక్షా, బాక్సైట్ అనుమతులను గురించి నేను వాయిదా తీర్మానము ఇచ్చాను. నిన్న బాక్సైట్ అనుమతుల గురించి చాలా సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ త్రవ్వకాలను ఆపాలని చాలా సంవత్సరాల నుంచి ఉద్యమం నడుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను తు.చ తప్పకుండా అమలు చేయాలి. కానీ మళ్ళీ పునఃపరిశీలన చేయాలని ఉత్తరం రాశారు. ఏదో ఒక రకంగా ఆ కంపెనీలకు వత్తాసు పలికే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయి. బాక్సైట్ గనుల త్రవ్వకాలను వెంటనే ఆపుచేయాలి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వం సభలో తగిన సమాధానం ఇవ్వాలని తెలియజేస్తున్నాను.

శ్రీ జెల్లి విల్సన్ (అసెంబ్లీ) ః అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న మొత్తం అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు, హెల్పర్లు యొక్క సమస్యలపై ఇటీవల కాలంలో ఒక పది రోజుల పాటూ నిరాహార దీక్షలు సాగాయి. వారి సమస్యలు పరిష్కారం చేయమని శాసన పరిషత్తు గౌరవ సభ్యులు మంత్రిగారిని కలిసి విన్నవించడం జరిగింది. దానికి తగిన స్పందన రాలేదు. వారి ప్రధానమైన డిమాండ్ ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి గౌరవ వేతనం రూ.3000/-లతోపాటూ, మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంకొక

రూ.3000/-లను కలిపి మొత్తం రూ.6000/-లు వారికి గౌరవ వేతనంగా ఇస్తూ, వారికి ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్ సౌకర్యాలు కలిపించాలని. అలానే వారికి 45 రోజులు వేతనంతో కూడిన సెలవును ఇవ్వాలని కోరుతున్నారు. అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేయడం కొరకు, వారి రక్షణ, సంక్షేమం, భద్రత చూడడానికి మన సభలో దానిమీద చర్చకు అనుమతించవలసిందిగా తమరిని కోరుతున్నాను.

MR. CHAIRMAN: You give the notice under Rule 70 so that the Government will come with the Statement.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్)ః అధ్యక్షా, నిన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేత్కర్ గారు రచించిన రాజ్యాంగం ఖూనీ చేయబడింది. శాసన మండలి సభ్యుల యొక్క హక్కులు నిన్న హరించవేయబడ్డాయి. శాంతియుతంగా సడక్ బంద్ నిర్వహిస్తుంటే, రోడ్డు మీదకు వెళ్ళకుండానే వేలాదిమంది పోలీసులు వారిని తీసుకుపోయి పొద్దున 8 గంటల నుంచి, రాత్రి 8 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. తెలంగాణా మీద తీర్మానం పెట్టమంటే పెట్టరు. ఇప్పుడు పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు బిల్లును ప్రవేశపెట్టాలి. డిశంబరు 9, 2009వ సంవత్సరంలో పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రకటించారు కాబట్టి దానిని అమలు చేయాలని డిమాండు చేస్తూ, కేంద్ర ప్రభుత్వానికి మా డిమాండు తెలియజేయాలని నిన్న ఎన్.హెచ్.7 దిగ్బంధం శాంతియుతంగా చేస్తే, సభ్యులు సర్వశ్రీ ఈటెల రాజేందర్, జూపల్లి కృష్ణారావు, శ్రీనివాస్‌గౌడ్, ఇంకా ఇతర ఉద్యమకారుల మీద కేసులు పెట్టారు. ఇది పూర్తిగా అన్యాయం. మా హక్కులకు భంగం కలిగింది కాబట్టి, వాటి రక్షణ కోసం దీనిమీద సభలో చర్చ జరగాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము.

10.10a.m

శ్రీ దాడి వీరభద్రరావుః బాక్సైట్ గనుల అనుమతుల గురించి ప్రభుత్వాన్ని రిప్లై ఇవ్వమనండి సార్.

(ఈ దశలో సభ్యులు శ్రీ యం.వి.యస్.శర్మ .. బాక్సైట్ త్రవ్వకాలను ఆపాలి, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలి, శాసన మండలి ఏకాభిప్రాయాన్ని ప్రభుత్వం గౌరవించాలి అని నినాదాలు చేస్తూ వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. అనంతరం ఉపాధ్యాయ, పట్టభద్రుల మరియు టిడిపి ఎమ్మెల్సీలు కూడా తమ సంఘీభావం తెలుపుతూ ..కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలుచేస్తూ ప్రభుత్వం హౌస్‌లో ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు.)

మిస్టర్ ఛైర్మన్ః ఉత్తర్వులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం . వాళ్లే దాన్ని ఎగ్జామిన్ చేయవచ్చు కదా !

శ్రీ యం.వి.యస్. శర్మః రాజ్యాంగాన్ని మార్చే అధికారం కేంద్రానికి ఉందా సార్?

శ్రీ బొత్సా సత్యనారాయణ (చీపురుపల్లి) : అధ్యక్షా, నిన్నటి రోజున సభలో ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఈ సమస్యపై చర్చ జరిగింది. 24రోజుల క్రిందట మన్యం ప్రాంతంలో కేంద్ర మంత్రులు ఇద్దరు, స్వయానా మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అక్కడ బహిరంగ సమావేశం ఏర్పాటు చేసినపుడు ఈ సబ్జెక్టు చర్చకు వచ్చింది. ఈ చర్చలో కేంద్ర మంత్రులు అడిగిన విషయాలపై వాస్తవ పరిస్థితులను ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా ఆ కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందే తప్ప చట్టానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతీసే విధంగా కార్యక్రమాలను జరపమనే విషయాన్ని చెప్పడం జరిగింది. ఇప్పుడు వీళ్ల డిమాండు ఏమంటే – ఇచ్చిన ఉత్తర్వులను రీకన్సిడర్ చేయమని కేంద్రానికి ఎందుకు లెటర్ రాశారని అడుగుతున్నారు. మేము రీకన్సిడర్ చేయమని రాసింది ఒకవేళ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉంటే, చట్టానికి వ్యతిరేకంగా ఉంటే కేంద్ర ప్రభుత్వం దాన్ని ఆమోదించదు కదా !

(వెల్‌లో ఉన్న సభ్యులు – ఆమోదించ లేదు అని అన్నారు.)

డాక్టర్ యం. గేయానంద్ (కడప, అనంతపూర్, చిత్తూరు) : ఎందుకు రీకన్సిడర్ చేయమన్నారో కారణాలు చెప్పండి. కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డర్ ఇచ్చిన తర్వాత, మీరు రీకన్సిడర్ చేయమని అడగడానికి కారణాలేమిటి?

శ్రీ బొత్సా సత్యనారాయణః కేంద్రప్రభుత్వం ఏమి ఆర్డర్ ఇచ్చిందో, రాష్ట్ర ప్రభుత్వం దాని మీద ఏమి రాసిందో మనం ఇక్కడ కూర్చుని మాట్లాడడం కాదు. రాజ్యాంగబద్ధంగా, చట్టం ఏదైతే అనుమతిస్తుందో, ఆ చట్ట ప్రకారమే, రాజ్యాంగ స్ఫూర్తి మేరకు చేయడం జరగుతుంది. మనమందరమూ దానికి లోబడే పని చేయాలి . అంతే గానీ ఏ వ్యక్తి గత ప్రయోజనాల కోసమో, వ్యక్తుల ప్రయోజనాల కోసమో, లేకపోతే కౌన్సిల్ ప్రయోజనాల కోసమో ప్రభుత్వం పని చేయదు. సభ్యులు దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇది పెద్దల సభ. రాజ్యాంగాన్ని గౌరవించాలి, చట్టాన్ని గౌరవించాలని సభ్యులను కోరుతున్నాను.

(వెల్‌లో ఉన్న సభ్యులు ... అక్కడ ఉన్నది వ్యక్తుల ప్రయోజనాలే, రాజ్యాంగాన్ని గౌరవించాలి, బాక్సైట్ అనుమతులను రద్దు చేయాలని అన్నారు.)

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, మంత్రిగారు చెప్పకనే చెప్పారు. ఏ వ్యక్తుల ప్రయోజనాల కోసమూ కాదని చెప్పకనే చెప్పారు. అంటే ఇది వ్యక్తుల ప్రయోజనాల కోసమని మంత్రిగారు చెప్పకనే చెప్పారు. బాక్సైట్ అనుమతులు మంజూరు చేయమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రాసింది. దాని మీద సెంట్రల్ ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డిపార్టుమెంటు కాలా కమిషన్‌ను నియమించడం జరిగింది. అనుమతులు ఇవ్వడానికి కాలా కమిషన్ అంగీకరించకుండా చాలా స్పష్టంగా చెప్పారు. దానికి ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ సమావేశాలు పెట్టాలి, గ్రామ సభలు పెట్టాలి, ఇవి పెట్టకుండా చేయడానికి వీలులేదని వాళ్లు రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఇవన్నీ కన్సిడరేషన్‌లోకి తీసుకుని, రాజ్యాంగబద్ధమైన ఆలోచనలు చేసిన తర్వాతే కేంద్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఈ అనుమతులు రద్దు చేయమని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి స్పష్టమైన డైరెక్షన్స్ ఇవ్వడం జరిగింది. దాన్ని రీకన్సిడర్ చేయమని వీళ్లు రాశారు. అంటే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉత్తరం రాశారా సార్? కేంద్ర ప్రభుత్వం రాసిన ఉత్తరం చట్ట, రాజ్యాంగ వ్యతిరేకమని చెప్పమనండి. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే రాజ్యాంగబద్ధంగా నడుస్తోందా? కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నడవడం లేదా?

(వెల్‌లో ఉన్న సభ్యులు .. "గిరిజనుల హక్కులను కాపాడాలి" అంటూ పెద్దగా నినాదాలు చేశారు.)

శ్రీ బొత్సా సత్యనారాయణః సార్, లీడర్ ఆఫ్ అపోజిషన్ గారికి చట్టాల గురించి క్షుణ్ణంగా తెలుసు . ఒకవేళ మేము కేంద్ర ప్రభుత్వానికి రీకన్సిడర్ చేయమని రాసిన లెటర్ రాజ్యాంగ విరుద్ధమైతే వాళ్లే దాన్ని క్యాన్సిల్ చేస్తారు, No, nothing అని చెబుతారు కదా ! ఒక పక్క రాజ్యాంగాన్ని గౌరవించాలని, చట్టాల ప్రకారం పోవాలని అంటున్నారు, మరొక పక్క మేము చెప్పిందే చేయాలంటున్నారు. చట్టం, రాజ్యాంగం ప్రకారమే పోతాం తప్ప వ్యక్తులు చెప్పినట్లు జరగదు.

(రాజ్యాంగం చెప్పిందే చేయమంటున్నాం .. అని వెల్‌లో ఉన్న సభ్యులు అన్నారు. )

MR. CHAIRMAN: House is adjourned for 20 minutes.

(The House, then adjourned at 10.16 a.m for 20 minutes)

***

11.00 & 11.10

**THE HOUSE REASSEMBLED AT 11.07 AM**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

MR. CHAIRMAN: (41 to 50) All the questions are postponed. Now, Special Mention by Sri Cherupally Seetha Ramulu Garu.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, రి-కన్సిడరేషన్ గురించి వ్రాసిన లెటర్‌ను సంబంధిత మంత్రి గారు నిన్న సభలో పెడతామన్నారు కాని పెట్ట లేదు. ఈ రోజు కూడా దానిని సభలో పెట్టలేదు. ఏ గ్రౌండ్స్ మీద రాష్ట్ర ప్రభుత్వం పునారాలోచన చేసిందో సభకు చెప్పకుండా దాచిపెడితే అనేక అనుమానాలకు తావు ఇస్తుంది కాబట్టి ఏజెన్సీ ఏరియాలో మైనింగ్ చేయం అని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అంతవరకు మేము దానిని అంగీకరించేది లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నిన్న సభలో మైనింగ్ విషయం మీద మాట్లాడేటప్పుడు రీ-కన్సిడరేషన్ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాయడం జరిగిందని మంత్రి గారు చెప్పడం జరిగింది. అప్పుడు ఆ ఉత్తరాన్ని సభలో పెడతారా అని మేము అడిగినప్పుడు సభలో పెడతామని సంబంధిత మంత్రి గారు చెప్పడం జరిగింది. ముందు లెటర్‌లో ఏమి వ్రాసారో సభలో చదవండి, తరువాత దానిని సభకు సర్క్యులేట్ చేయవచ్చు అని కూడా మేము చెప్పడం జరిగింది. సభలో పెడుతున్నాం కాబట్టి చదవడం ఎందుకని మంత్రి గారు అన్నారు. నిన్న సభలో పెడతారనుకున్నాం. కనీసం ఈరోజైనా సభలో పెడతారనుకున్నాం కాని అటువంటిది ఏదీ జరగలేదు. Is it not contempt of the House? ఇది సభ హక్కుల ఉల్లంఘన క్రిందకు రాదా?

మిస్టర్ ఛైర్మన్ : సభలో పెడతామని పెట్టకపోతే contempt క్రిందకు వస్తుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇది contempt of the House క్రిందకు వస్తుంది. సభను అగౌరపరచినట్లే అవుతుంది కాబట్టి రేపు దీనిపై ప్రాపర్ ఫార్మ్‌లో contempt of the House క్రింద మేము సబ్మిట్ చేస్తాము. సభ హక్కుల ఉల్లంఘన జరిగిందని నోటీస్ ఇస్తాము. Sir, what is the secrecy in the letter? కేంద్రప్రభుత్వానికి వ్రాసిన లెటర్ అది. అదేమైనా లవ్ లెటరా? దానిని రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏమి వచ్చింది? రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాన్ని బట్టబయలు చేయాల్సింది పోయి దానిని దాచవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఏమి వచ్చింది?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ట్రైబల్ ఏరియాలో మైనింగ్ అనేది గిరిజనులకు సంబంధించినది కాబట్టి, సెన్సిటివ్ ఇష్యూ కాబట్టి డిస్కషన్ కూడా చాలా సెన్సిటివ్‌గానే ఉండాలి. రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అతిక్రమిస్తుందని ప్రతిపక్షం వాళ్లు అంటున్నారు. This is also like Government of India, elected Government that is a Federal Government. అది యూనియన్ గవర్నమెంట్. ఇది ఒక రాష్ట్ర ప్రభుత్వం. ఇది సెన్సిటివ్ ఇష్యూ కాబట్టి మేము ఎక్కువగా మాట్లాడలేకుండా ఉన్నాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలన్నింటిని తూచా తప్పకుండా పాటించాలని ఎక్కడా లేదు. If the State is aggrieved it can prefer an appeal, it has got absolute right. Within the framework of the Constitution only the State Government has got a power to prefer an appeal and to prefer a revision. That is what the State Government has done. ఇదే కాకుండా, ఇంకా

ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్, చాలా అనుమతులు పొందాల్సి ఉంది. We are equally concerned about the Tribals rights. We are secured to come in protecting the rights of Tribals.

కాబట్టి సమయాన్ని వృథా చేయకుండా మిగతా బిజినెస్ ఉంది కాబట్టి కంటిన్యూ చేయమని సభ్యులను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ తీర్మానం చేసిన తరువాత దానిని గవర్నర్ రాటిఫై చేసి రాష్ట్రపతి ఆమోదానికి పెట్టిన తరువాత కాని 5th షెడ్యూల్డు ఏరియాలో ఏమైనా కార్యక్రమాల కోసం ప్రభుత్వం నిర్ణయాలు చేయాలి. ప్రభుత్వం ఏపిఎండిసీకి మైనింగ్ చేయడానికి అనుమతి ఇవ్వాలన్నా కూడా ఈ ప్రొసీజర్‌ను తప్పకుండా అనుసరించాలి. రాజ్యాంగాన్ని ఈ ప్రభుత్వం ఫాలో కాలేదు. రాజ్యాంగం పట్ల చాలా గౌరవం ఉందని చెబుతున్నారు కాని, But they have not followed the procedure laid down in the 5th Schedule of Indian Constitution. They have not constituted a Tribal Advisory Council. అక్కడ అందరూ కాంగ్రెస్ పార్టీ వాళ్లే గెలిచారు. వాళ్లతో కూడా కమిటీ వేయలేదు. ట్రైబల్ ఎం.ఎల్.ఏలు కూడా మైనింగ్‌కు వ్యతిరేకంగా ఉన్నారు కాబట్టి ఈ ప్రభుత్వం వాళ్లను నమ్మడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డర్‌ను జారీ చేసిన తరువాత కూడా రి-కన్సిడరేషన్‌కు ఎందుకు అడుగుతున్నారు? మైనింగ్ చేయాలనే ఉద్దేశ్యంతోనే Re-consideration గురించి అడుగుతున్నారు. Otherwise, where is the ground for reconsideration? If at all they have no intention of going ahead with mining and as to why they have sought permission for reconsideration as such the ground for reconsideration is baseless and they should forget about that letter and they must implement the directions of the Union Government.

SRI POTLA NAGESWARA RAO: Sir, what is the grievance of the State Government? Already the State Government has aggrieved the orders of the Central Government.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, దీనిలో రెండు విషయాలున్నాయి. Subject to clearance by the Government of India అని చెబుతూ 1985వ సంవత్సరంలో ఒక ఆర్డర్ జారీ చేశారు. అంటే, దీనిని బట్టి మిగతా అనుమతులు వచ్చిన తరువాత కాని పనులను ప్రారంభించవలసి ఉన్నా, మిగతా అనుమతులు రాకపోయినా పనులను ప్రారంభించారు. అనుమతులు వచ్చినా, రాకపోయినా అమలుజరుపుతామనే విధంగా పనులను ప్రారంభించిడం జరిగింది. ఇది ఎలా ఉందంటే.. పెళ్లి కాకముందే పిల్లలను కనండి, తరువాత పెళ్లి సంగతి చూద్దామన్నట్లుగా ఉంది. పిల్లలు పుట్టడం అయిపోయింది కాని ఇంకా పెళ్లి కాలేదు. ఇక్కడ కూడా అదే విధంగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

రెండవది, విశాఖపట్టణం జిల్లాకు చెందిన వాడిగా మా బాధను చెబుతున్నాము. ప్రజాస్వామ్య విలువలను ఈ ప్రభుత్వం కాపాడాలి. అక్కడ నివసించే గిరిజనులు ఈరోజు భయభ్రాంతులతో ఉన్నారు. వాళ్ల సంక్షేమాన్ని చూడాల్సిన భాద్యత ప్రభుత్వానిది. రెండవది, వాళ్లు ప్రాణ భయంతో ఉన్నారు. దీనికి

సపోర్ట్ చేస్తున్నారనే ఉద్దేశ్యంతో ఒక జడ్‌పిటిసీని, ఒక మంత్రిగారి భర్తను, ఇద్దరు ఎంపిటిసీలను చంపారు. అందరూ రాజీనామాలు ఇవ్వాలని మావోయిస్టులు పిలిపిస్తే పార్టీలకు అతీతంగా అందరూ రాజీనామాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎవరు పోటీ చేసినప్పటికి కూడా వాళ్లకు ప్రాణ భయం ఉంది. ధైర్యంగా పోటీ చేసే పరిస్థితే ఉండదు కాబట్టి, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలనుకుంటే, ఆ సమస్యను ఈ ప్రభుత్వం క్లియర్ చేయాలి. క్లియర్ చేయకుండా ఉంటే గిరిజనులే పోరాటం చేస్తారు. కాలా కమిటీ వస్తే రాజకీయ పార్టీలను గిరిజనులు ప్రక్కన పెట్టి, ఎవరొస్తారో రండి అని బాణాలు పట్టుకొని వాళ్లు నిలబడ్డారు. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌ను ఈ ప్రభుత్వమే క్రియేట్ చేస్తుంది. గౌరవ సభాపతి గారు అక్కడకు వెళ్లినప్పుడు వాళ్లంతా ఈ సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు కూడా పరిష్కరిస్తామని కూడా హామీ ఇవ్వడం జరిగింది. ఇన్ని జరిగిన తరువాత కూడా ఇంకా ఆ సమస్యను పరిష్కరించలేదు. కేంద్ర ప్రభుత్వమూ, కేంద్ర మంత్రులూ తెలివితక్కువగా మాట్లాడం లేదు. అక్కడ సమస్య ఉంది కాబట్టే, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత కేంద్ర మంత్రి కిషోర్ చంద్రదేవ్ గారు, జయరాం రమేష్‌గారు ఇద్దరు కూడా కాటగారికల్‌గా ఇక్కడ బాక్సైట్ మైనింగ్ జరిపే ప్రసక్తి లేదని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా ఉత్తర్వులను కూడా జారీ చేసింది. ఆ విధంగా జారీ చేసిన ఉత్తర్వులను అమలుపరచమని తమ ద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గిరిజనుల ప్రాణాలతో చెలగాటాలాడవద్దని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో త్రొక్క వద్దని కోరుతున్నాను. అక్కడ జిల్లా పరిషత్తులు కాని, మండల పరిషత్తులు కాని ఏవీ ఏర్పడవు. అక్కడ ఎవరూ పోటీచేయరు. అన్నీ ఖాళీగా ఉండే పరిస్థితి వస్తుంది. ఇదేనా ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధానం? దానికే ఈ ప్రభుత్వం నాంది పలుకుతుందా? Re-consideration అని చెప్పి శాంతిభద్రతల సమస్యను సృష్టించి వాళ్ల మైండ్స్‌ను చెడగొట్టవద్దని కోరుతున్నాను. ఈ ప్రభుత్వ చర్యల వల్లనే అక్కడ మావోయిజం బలోపేతం అవుతుంది. దయచేసి మావోయిజాన్ని బలోపేతం చేయవద్దని, సమస్యను పరిష్కరించమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, వీరభద్రరావు గారు మాట్లాడిన భాష ఈ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు వ్యతిరేకం అన్న విధంగా ఉంది. ఆ ప్రాంతంలో జరుగుతున్న కార్యక్రమాలన్నింటిని ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నట్లుగా మాట్లాడుతున్నారు. దీనిని పూర్తిగా ఖండిస్తున్నాను. మా ప్రభుత్వం వచ్చిన తరువాత గిరిజనులు కోసం చట్ట సభలలో ఎన్నో కార్యక్రమాలను చేసింది. చనిపోయిన వారు ఏ పార్టీ వాళ్లో ఒకసారి ఆలోచన చేసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే.. అక్కడ వాళ్లు ప్రజా వ్యతిరేకమైన కార్యక్రమాలలో పాల్గొన్నారు కాబట్టి ఆ పరిస్థితి వచ్చింది.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, పార్టీలతో సంబంధం లేకుండా చంపారు.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, వ్యక్తులు చేస్తున్న కార్యక్రమాలను బట్టి, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను బట్టి అక్కడ జరుగుతున్న పరిస్థితులు అవి.

రెండవది, శాంతిభద్రతల విషయానికి వస్తే.. తీవ్రవాదాన్ని ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు వీరభద్రరావు గారు చెబుతున్నారు. 2004 వ సంవత్సరం నుండి చూసుకుంటే.. ఈ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రవాదాన్ని ఏ రకంగా టాకిల్ చేస్తుందో , గ్రామీణ ప్రాంతాలలో కాని, మారుమూల ప్రాంతాలలో కాని తీవ్రవాదం ఏ విధంగా ఉందో లెక్కలతో సహా అందరికీ తెలుసు. తీవ్రవాదాన్ని టాకిల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. దాని మీద చర్చించడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు. ఈ ప్రభుత్వం వల్లనే తీవ్రవాదం పెరుగుతుంది, తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తుందనే అపవాదులను మాత్రం చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః గిరిజన ప్రాంతాలలో తీవ్రవాదం పెరుగుతుందనే విషయంలో ఏ మాత్రం సందేహం లేదు.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, కాటగారికగా నిన్న ముఖ్యమంత్రి గారు, ఈరోజు రామచంద్రయ్య గారు చెప్పారు. నేను కూడా చెబుతున్నాను. ఎవరు చెప్పినా అందరిది ఒకే అభిప్రాయం. చట్టానికి వ్యతిరేకంగా కాని , రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగే విధంగా కాని ఏ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టడం జరగదని, రాజ్యాంగానికి లోబడే అన్ని కార్యక్రమాలను చేస్తుందని తెలియజేస్తున్నాను. రి-కన్సిడరేషన్‌కు వ్రాసి నప్పుడు చట్ట ప్రకారం లేకపోతే , రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే ఆటోమేటిక్‌గా కేంద్ర ప్రభుత్వమే రద్దు చేస్తుంది. మేమేమి మైనింగ్‌ను ప్రోత్సహించ లేదు. మేమేమి బుల్డోజర్లతో త్రవ్వి తీసుకెళ్లతామని చెప్పలేదే? ఇదేమి రాచరికం కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థ. మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం కాబట్టి రాజ్యాంగానికి విరుద్ధంగా చేయడానికి వీలు లేదు. రాజ్యాంగానికి లోబడే ఏ కార్యక్రమమైనా చేయాలి. ప్రజలందరూ మనకు ఇచ్చిన అవకాశాన్ని వదులుకొని, సభను వాయిదాలు వేసుకుంటుంటే రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలగదా? ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, సభను వాయిదా వేయమనడం లేదు. సభను నడపమనే చెబుతున్నాం.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, వాళ్లు నడపమంటే ఎలా? ఒక ప్రక్కన రాజ్యాంగాన్ని గౌరవిద్దామంటారు. మరొక ప్రక్క చట్ట ప్రకారం వెళదామంటారు. మరొక ప్రక్క వాళ్లు చెప్పిందే జరగాలంటారు. చెప్పిందే జరగాలంటే ఎలా కుదురుతుంది?

(అంతరాయం)

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం రాజ్యాంగానికి, చట్టానికి లోబడి, చట్ట ప్రకారం ప్రతి కార్యక్రమం చేస్తుంది. గిరిజనుల హక్కులను కాపాడే విషయంలోనూ మరియు వాళ్ల అభివృద్ధి విషయంలోనూ 2004 వ సంవత్సరం నుండి చూసుకుంటే.. ఎన్నో విధాలుగా వాళ్లను ప్రోత్సహిస్తూ, వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా పలు కార్యక్రమాలను అమలు చేస్తూ, మారుమూల నివసించే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందే విధంగా ఎన్నో కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేస్తోంది. మేమేదో వారికి వ్యతిరేకమనే అపవాదును వేయవద్దని గౌరవ సభ్యులను కోరుతున్నాను. శాంతిభద్రతలను, మావోయిజాన్ని రెండింటిని కలపడానికి మాత్రం ప్రయత్నం చేయవద్దని మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, నేను రికార్డును స్ట్రైటన్ చేయదలచుకున్నాను. ఎందుచేతనంటే.. విశాఖ పట్టణం జిల్లాలో ఈ సమస్యను పరిష్కరించకపోతే మావోయిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లవుతుందనే పదం నాది కాదు. కాంగ్రెస్ మంత్రి, కేంద్ర మంత్రి, స్థానిక ఎం.పీ, సంబంధిత గిరిజన శాఖ మంత్రి అయిన కిషోర్ చంద్రదేవ్ గారు – "రాష్ట్ర ప్రభుత్వం తాలూకు ఈ వైఖరి వల్ల అక్కడ ఉగ్రవాదం పెరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయి కాబట్టి అటువంటి పరిస్థితిని అవాయిడ్ చేయండని " గవర్నరు గారికి రిప్రజెంటేషన్ పెట్టారు. It is in writing. ఇది నేను చెప్పింది కాదు. కాంగ్రెస్ పార్టీ మంత్రి గారే చెప్పారు. కేంద్ర మంత్రి గారు, వీరు వేరా? ఆయన సంబంధిత గిరిజన శాఖ మంత్రి. వారు గవర్నరు గారికి ఉత్తరం వ్రాస్తూ, ప్రెస్‌కు కూడా రిలీజ్ చేశారు. పత్రికలలో కూడా ఆ వార్త వచ్చింది. వీళ్లు కాదంటే ఎలా?

11.20

మేము ఆరోపణలు చేస్తున్నామని చెప్పి మీరు తప్పించుకోవాలని చూడవద్దు. మీరు ఖచ్చితంగా దీనిని అంగీకరించాలి. కేంద్రమంత్రి చెప్పిన విషయానికే మీరు విలువ ఇవ్వకపోతే ఎలా? అంటే, కేంద్రానికి, రాష్ట్రానికి సంబంధం లేదా? Is it the way you (addressing the Ruling Party) are behaving?

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగారు మరియు స్థానిక పార్లమెంట్ సభ్యులు మాట్లాడిన విషయాల గురించి చెప్పారు. కేంద్ర మంత్రిగారు రాష్ట్రానికి లేఖ వ్రాయడం జరిగింది. అందుకు రాష్ట్రప్రభుత్వం పేరావైజ్ రిమార్క్స్ అంటే – మంత్రిగారి లేఖకు ఏ విధంగా స్పందించడం జరిగింది, ప్రభుత్వం ఏ విధంగా పై అంశంపై చర్య తీసుకున్నది, ప్రభుత్వ కార్యాచరణ గురించి క్యాటగారికల్‌గా సమాధానం చెప్పడం జరిగింది. మంత్రిగారు వారికున్న సమాచారం ప్రకారం అప్పుడు లేఖ వ్రాయడం జరిగింది. తరువాత, గత రెండు, మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఏ విధంగా స్పందించింది, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల గురించి గౌరవ సభ్యులకు తెలియాలి. భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే బాక్సైట్ లేదు. మిగతా రాష్ట్రాలలో కూడా ఉన్నది. ఒరిస్సాలో ఉన్నది అది కూడా గిరిజన ప్రాంతమే.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఒరిస్సాలో మైనింగ్ ఆపివేశారు.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః నాల్కోలో మైనింగ్ ఆపలేదు. అవన్నీ చట్ట ప్రకారమే జరుగుతున్నాయి. రాజ్యాంగ స్ఫూర్తితో జరుగుతున్నాయి తప్ప చట్టానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం పనిచేయదు అని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, గిరిజనుల సంక్షేమం మాకు కావాలి. గిరిజనుల ప్రాణాలను రక్షించండి. కేవలం ఇద్దరు పారిశ్రామికవేత్తల శ్రేయస్సు కోసం గిరిజనుల ప్రాణాలను భక్షించకండి. ఇద్దరు పారిశ్రామిక వేత్తలు సంవత్సరానికి పదివేల కోట్ల రూపాయలను సంపాదించుకోవడం కోసం గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇది సరైన విధానం కాదు. కేంద్ర ప్రభుత్వాన్ని పక్కన పెడుతున్నారు.

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, ఏ కొద్దిమంది వ్యకులు లేదా సంస్థల తాలూకు లాభాల కోసం ఈ ప్రభుత్వం పనిచేయడం లేదు. రాజ్యాంగ స్ఫూర్తితో, చట్టానికి లోబడి పనిచేస్తున్నది. అంతేగానీ, ప్రతిపక్ష సభ్యులు ఆపాదించినట్లు జరగడం లేదు. దయచేసి సభ్యులు వారి మాటలను విత్ డ్రా చేసుకోవాలి. ప్రజల చేత మనం ఎన్నుకోబడ్డాము. ప్రజలకు మనం అకౌంటబిలిటీగా ఈ సభలో ఉన్నాము. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, వారి ప్రయోజనాలను రక్షించడానికి అందుకోసం పోరాటం చేయడానికి ఇక్కడకు వచ్చాము. అంతేగానీ, వ్యక్తులను, సంస్థల గురించి మేము ఆలోచన చేయలేదు. ఆ పార్టీ నాయకులు ఎవరైనా వ్యక్తుల స్వలాభానికి పనిచేశారేమో నాకు తెలియదు గానీ, ఇటువంటి ఆరోపణలు చేయడం మాత్రం సబబు కాదు.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, పారిశ్రామికవేత్తలకు ఈ ప్రభుత్వం అమ్ముడుపోయింది. ఇందుకు మేము సహకరించలేము. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక తెస్తారు మళ్లీ వాళ్ల గుండెల్లో గునపాలు దించుతారు, ఇలా అయితే ఎలా? చెబుతున్నది ఒకటి ఆచరణలో మరొకటి జరుగుతున్నది.

(సర్వశ్రీ ఎమ్.వి.ఎస్ శర్మ, శ్రీ కె .ఎస్. లక్ష్మణరావు, డా. ఎమ్. గేయానంద్, విటపు బాలసుబ్రహ్మణ్యం, కచ్చా జార్జి విక్టర్, పి.జె. చంద్రశేఖర రావు, బి. వెంకటేశ్వర్లు, జల్లి విల్సన్, వై. శ్రీనివాసులు రెడ్డి, పోట్ల నాగేశ్వర రావు తదితరులు వెల్ వద్దకు వచ్చారు.)

MR. CHAIRMAN : Now, the House is adjourned for Half an Hour.

( Then the House adjourned at 11-24 a.m.)

12.30 PM

(THE HOUSE REASSEMBLED AT 12.30 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

(సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, కచ్చా జార్జ్ విక్టర్, ఎం. గేయానంద్, కె.ఎస్. లక్ష్మణరావు, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, పోట్ల నాగేశ్వర్ రావు, పి.జె. చంద్రశేఖర రావు, బలసాని లక్ష్మీనారాయణ, అరికెల నర్సారెడ్డి, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి తదితర సభ్యులు వెల్‌లోకి వచ్చి " ఏజెన్సీలో మైనింగును ఆపాలని ప్రభుత్వం ప్రకటించాలి, కేంద్రప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలి, గిరిజనుల హక్కులను కాపాడాలి, గిరిజన చట్టాలను అమలు చేయాలి, బాక్సైట్ అనుమతులను రద్దు చేయాలి, ప్రభుత్వం మైనింగు లీజులను రద్దు చేస్తామని ప్రకటించాలని నినాదాలు చేయసాగారు.)

MR. CHAIRMAN: Go to your seats please.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : అధ్యక్షా, ఎ.పి.ఎం.డి.సి. సంస్థకు ఇచ్చినటువంటి మైనింగు లీజను రద్దు చేయాలి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఈ విధంగా ఎన్ని రోజులు చేయదలచుకున్నారు?

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : అధ్యక్షా, అది ప్రభుత్వమే చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు చెప్పాలి, వాళ్లేమి చెబుతారు, వారు చెప్పేది చెప్పారు.

(సభలో అంతరాయం)

MR. CHAIRMAN: It can't be discussed like this. Yesterday, there was an agreement also for a discussion with the Floor Leaders. You didn't agree. అందువల్లనే ఎందుకు ఇలా చేయదలచుకున్నారని నేను అడిగాను. వాట్ ఈజ్ దిస్? కాగితం ఉంటే డిస్కస్ చేస్తారు. There is a certain procedure. ఏదైనా డిస్కస్ చేయాలనుకున్నప్పుడు వన్ టు వన్ డిస్కస్ చేస్తాము. ఫ్లోర్ లీడర్స్‌తో డిస్కస్ చేస్తాము, ఛాంబర్స్‌లో డిస్కస్ చేశాము. దానిని సజెస్ట్ చేశాము, మీరు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి అధికారులుంటారు. They will be readily available for the Ministers also.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ప్రభుత్వం సరిగా నడవడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు హౌజ్‌ను నడుపుతున్నారు.

శ్రీ పోట్ల నాగేశ్వర్‌రావు : అధ్యక్షా, హౌజ్‌ను సక్రమంగా నడపమనే మేము కోరుతున్నాము.

MR. CHAIRMAN: Yesterday there was a unanimous agreement. There was not only consensus. Everybody said 'Yes Sir'. ఎందుకంటే ఫ్లోర్ లీడర్లతో చర్చించేటప్పుడు ఆఫీసర్లు ఉంటారు, so that they will be able to pick-up their correct paper and to give advice also and to explain about the provisions of the Act, Constitution, etc. But, you didn't agree.

SRI M.V.S.SARMA : Sir, it is a fourteen year struggle. మీరు ఒకరోజు, రెండు రోజుల గురించి వర్రీ అవుతున్నారు. చాలామంది ప్రజాప్రతినిధులు చనిపోయారు.

మిస్టర్ ఛైర్మన్ : హౌజ్‌ముందుకు ఈ రోజు వచ్చిందని నేను అడుగుతున్నాను. Because it came before the House, everybody knows it.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఇది ఎట్లా ఉందంటే హియరింగ్ కన్నా ముందే జడ్జిమెంట్ ఈయమన్నట్టుంది.

SRI M.V.S. SARMA: The criminal is let scot-free, nobody is taking action.

మిస్టర్ ఛైర్మన్ : నిన్ననే ఒప్పుకుని ఉంటే నిన్న సాయంత్రమే సమావేశం జరిగేది. I am searching for a meeting ground/ meeting point. Fortunately, every Member present in the House, including Minister agreed for that. మీరే ఒప్పుకోలేదు.

SRI M.V.S. SARMA: Everybody in the House also supported our argument that mining should not take place.

మిస్టర్ ఛైర్మన్ : అది కరెక్టే. దాని తరువాతనే టెస్ట్ చేద్దామని సీనియర్ మంత్రికి కూడా సజెస్ట్ చేశాను. అది ఫైనల్ కాదు కదా! House is always there. Your right is there. Any time you can raise this in the House.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వకపోతే సభ ఎలా నడవడం?

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : అధ్యక్షా, చేస్తామనో, చేయమనో చెప్పమనండి. ఆ రెండింటిలో ఏదో ఒకటి ప్రభుత్వం చెప్పకపోతే ఎలా సర్? మైనింగును స్టాప్ చేస్తామని చెప్పమనండి లేదా మైనింగును కంటిన్యూ చేస్తామని చెప్పమనండి.

MR. CHAIRMAN: I am not supposed to tell that also.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : అధ్యక్షా, సభ సరిగా జరగకపోవడానికి మేము కాదు, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. It is because of their inability to answer the question and their inability to place the paper of re-consideration on the Floor of the House. Why you are blaming us Sir.

(ఇంకనూ సభ్యులు వెల్‌లోనే ఉంటూ " కేంద్రప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలి, గిరిజనుల హక్కులను కాపాడాలి, ప్రభుత్వం మైనింగు లీజులను రద్దు చేస్తామని ప్రకటించాలని నినాదాలు చేయసాగారు.)

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, డిమాండు చేయడం కూడా సమంజసం కాదు. What is the strength of your demand.

--Interruption--

SRI C. RAMACHANDRAIAH: A direction has come from the Tribal Ministry of Government of India directing the State Government to cancel the lease. Sir, this lease was awarded to APMDC with the prior permission of the Ministry of Mines, Government of India. So, there is conflict between the two Departments of the Federal Government. The Government of Andhra Pradesh in all its wisdom it thought fit that it can prefer a revision with the Government of

India. It has preferred. Ball is in the court of the Government of India. Let it dispose the file. Then Government of Andhra Pradesh will take a decision.

SRI M.V.S.SARMA : Sir, Ball is in the court of Government of Andhra Pradesh. ప్రధానమంత్రి కార్యాలయంలో కూర్చుని ఏడుగురు మంత్రులు చేశారనేది మొన్న చింతపల్లి సమావేశంలో అనౌన్స్ చేశారు. You are depending upon the APMDC officials' version.

శ్రీ కె.పార్థసారథి ( పెనమలూరు ) : సర్, మైనింగు జరగడం లేదు. ఎవరైనా కంపెనీ పెట్టుకుంటే తన స్వంత రిస్క్ మీద, వందల కోట్ల తన స్వంత డబ్బు ఖర్చుపెట్టుకుని పెట్టుకుంటున్నారు. పరిశ్రమ పెట్టినంతమాత్రాన మైనింగు యివ్వాలని రూల్ లేదు. మైనింగు కోసం ఫైనల్‌గా కేంద్రప్రభుత్వం పర్మిషన్ ఇవ్వాల్సిందే. మేము మాకున్న రూల్స్ ప్రకారం రీకన్సిడర్ చేయమని కేంద్రప్రభుత్వానికి వ్రాశాము. ఏడుగురు కేంద్ర మంత్రులు నిర్ణయం తీసుకున్న తరువాత, అది రాజ్యాంగం ప్రకారం లేకపోతే వారు దానిని ఆటోమేటిక్‌గా రిజక్ట్ చేస్తారు. State Government has requested the Central Government. If it is unconstitutional, if it is against to the Act, it will be rejected by the Central Government.

---interruption---

MR. CHAIRMAN: Now, item No.III of the Agenda.

**2. SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2012-2013**

SRI ANAM RAMANARAYANA REDDY, (HON'BLE MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to present:

"That the Supplementary Estimates of Expenditure for 2012-2013" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved.

(ఇంకనూ సభ్యులు వెల్‌లోనే ఉంటూ " కేంద్రప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలి, గిరిజనుల హక్కులను కాపాడాలి, ప్రభుత్వం బాక్సైట్ అనుమతులను రద్దు చేయాలని నినాదాలు చేయసాగారు.)

MR. CHAIRMAN: House adjourned to meet again tomorrow at 10 a.m.

(The House then adjourned at 12.40 p.m. to meet again at 10.00 on Saturday, i.e. 23-03-2013)